సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ .బి .ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

RBI/2019-20/208

A.P. (DIR Series) Circular No. 28

మార్చి 03, 2020

అన్ని ఆథరైజ్డ్ డీలర్ క్యాటగిరి - I బ్యాంకులకు

## రుపీ డ్రాయింగ్ అరేంజ్‌మెంట్ - అత్యవసర పరిస్థితులలో పౌర సహాయ సహకారాల కొరకు, ప్రధానమంత్రి నిధికి చెల్లింపు (పి ఎమ్ కేర్స్) ఫండ్)

ఆథరైజ్డ్ డీలర్ క్యాటగిరి - I బ్యాంకులు, దయచేసి రుపీ డ్రాయింగ్ అరేంజ్‌మెంట్ (ఆర్ డి ఎ) సదుపాయం ద్వారా అనుమతించబడిన లావాదేవీలకు సంబంధించి, జనవరి 01, 2016 న జారీచేసిన “మాస్టర్ డైరెక్షన్ - నాన్ రెసిడెంట్ ఎక్స్‌చేంజ్ హౌసెస్ ద్వారా రుపీ / ఫారిన్ కరెన్సీ వోస్ట్రో అకౌంట్లు తెరచుట మరియు నిర్వహణ”, పేరాగ్రాఫ్ 4, చూడవలెను.

2. కోవిడ్-19 వ్యాధి విజృంభణ కారణంగా, భారత ప్రభుత్వంతో సంప్రదించి, నాన్-రెసిడెంట్లు “అత్యవసర పరిస్థితులలో పౌర సహాయ సహకారాల కొరకు ప్రధానమంత్రి నిధికి (పి ఎమ్ కేర్స్ - ఫండ్)”, నాన్-రెసిడెంట్ ఎక్స్‌చేంజ్ హౌసెస్ ద్వారా పంపించే విదేశీ మారక ద్రవ్య విరాళాలు, అంగీకరించవచ్చని నిర్ణయించడం జరిగింది. అయితే, ఆథరైజ్డ్ డీలర్, క్యాటగిరి I బ్యాంకులు, ఈ సొమ్మును తిన్నగా నిధికి

జమచేయాల్సి ఉంటుంది. ఇంతేగాక, నిధులు పంపినవారి పూర్తి వివరాలు నమోదుచేసి ఉంచవలెను.

3. “నాన్ - రెసిడెంట్ ఎక్స్‌చేంజ్ హౌసెస్ రుపీ / విదేశీ మారక వోస్ట్రో ఖాతాలు తెరచుట మరియు నిర్వహణ తేదీ జనవరి 01, 2016”, మాస్టర్ డైరెక్షన్‌లో తదనుసారంగా మార్పులు చేయబడతాయి.

4. ఈ సర్క్యులర్ లోని ఆదేశాలు, విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, 1999 (1999 లో 42 వది), సెక్షన్ 10 (4) మరియు 11 (1) క్రింద, ఇతర చట్ట పరమైన ఉత్తరువులు / అనుమతులకు భంగం కానివిధంగా, జారీచేయబడ్డాయి.

మీ విశ్వాసపాత్రులు,

**(అజయ్ కుమార్ మిశ్రా)**
**చీఫ్ జనరల్ మేనేజర్ ఇన్-చార్జ్**